**పత్రికాప్రకటన** **కాకినాడ, డిశంబర్ 9, 2019.**

జిల్లాలో గ్రామ సచివాలయాల బలోపేతానికి మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

సోమవారం విజయవాడ ఆర్.టి.జి.యస్. సెంటర్ నుండి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలక్టర్లతో గ్రామ సచివాలయాల ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ మంగళవారం నుండి గ్రామ సచివాలయాలకు కావలసిన కంప్యూటర్ పరికరాలు రానున్నందున ప్రతీ సచివాలయం స్థాయిలో వీటిని తీసుకునే విధంగా ఒక సచివాలయ ఉద్యోగిన నామినేట్ చేసుకోనే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలక్టర్ తెలిపారు. అదే విధంగా నూతనగా ఏర్పాటైయ్యే ప్రతీ సచివాలయానికి విద్యుత్, ఇంట్ నెట్ సదుపాయాలు సిద్ధం చేసుకునే విధంగా ఆయా సంస్థలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్ నెట్ సదుపాయం కల్పనలో ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వీటిని అధిగమించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే సచివాలయాలకు కావలసిన ఫర్నిచర్ సేకరణకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, ఈ నెలాఖరు నాటికి చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నోడల్ అధికారులు నియమించి, పర్యవేక్షణ చేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు కలక్టర్ తెలిపారు. గ్రామ సచివాలయాలకు కావలసిన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కలక్టర్ వివరించారు. సచివాలయాల నియామకాల్లో స్పోర్ట్స్ కోటా క్రింద ఈ నెల 15 నాటికి ఎంపిక ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

ఈ సమావేశంలో జేసి-2 జి.రాజకుమారి, జడ్.పి. సిఇఓ యం.జ్యోతి, డిఆర్ఓ సిహెచ్. సత్తిబాబు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.రమేష్, డిపిఓ నాగేశ్వర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. **( సమాచార శాఖ చే జారీ )**